# సూచన

## ఆదాయపు పన్ను శాఖ నుండి వచ్చిన నకిలీ సందేశాల పట్ల జాగ్రత్త వహించండి

- అక్రమార్కులు ఫిషింగ్ లింక్‌లతో మోసపూరిత సందేశాలను పంపుతున్నారు, తాము ఆదాయపు పన్ను శాఖకు చెందినవారమని మరియు ఇన్కమ్ టాక్స్ వాపసు కోసం బ్యాంక్ ఖాతా వివరాలను ధృవీకరించడానికి ఫిషింగ్ లింక్‌పై క్లిక్ చేయమని సందేశం పంపుతారు.
- ఈ సందేశాలు వినియోగదారులను ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్ లాగా కనిపించే నకిలీ వెబ్‌పేజీకి దారి మళ్లించగల లింక్‌ను కలిగి ఉంటాయి లేదా మోసగాళ్ళు పంపిన ఫిషింగ్ లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత, వినియోగదారుడి పేరు, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్ కార్డ్ వివరాలు మొదలైన సున్నితమైన సమాచారాన్ని ఇవ్వమని వ్యక్తిని అడగవచ్చు.

ప్రియమైన సర్,

మీకు రూ.15,490/- ఆదాయపు పన్ను రీఫండ్ ఆమోదించబడింది, ఆ మొత్తం త్వరలో మీ ఖాతాలో జమ చేయబడుతుంది. దయచేసి మీ ఖాతా నంబర్ 5xxxxxx4678ని ధృవీకరించండి. ఇది సరైనది కాకపోతే, దయచేసి దిగువ లింక్ మీద క్లిక్ చేయడం ద్వారా మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని అప్‌డేట్ చేయండి:
https://bit.ly/abcdefg






## అటువంటి SMS వచ్చిన తర్వాత ఏమి చేయాలి?

- మీరు ఆదాయపు పన్ను శాఖ పంపినట్లు క్లెయిమ్ చేసే ఇ-మెయిల్ లేదా SMSని స్వీకరిస్తే, మీరు దానికి నేరుగా జవాబు ఇవ్వకూడదు.

- ఏదైనా జోడింపులను (అటాచ్ మెంట్స్) తెరిచేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే వాటిలో మీ కంప్యూటర్ లేదా మొబై ల్ ఫోన్‌కు హాని కలిగించే కోడ్ ఉండవచ్చు.

- ఇమెయిల్ లేదా SMSలో పంపబడిన ఏదైనా లింక్‌పై క్లిక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి మరియు బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ వివరాల వంటి రహస్య సమాచారాన్ని బహిర్గతం చేయవద్దు.

- పన్ను వాపసు స్థితిని తనిఖీ చేయడానికి, ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌ను లాగిన్ చేయడం ఉత్తమ పద్ధతి.